Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 160
సంచిక : 278
పేజీలు : 3

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

శుక్రవారం, జూన్ 19, 2026

## వి6 రిపోర్టర్ ఖదీర్ పై కేసు నమోదు

**టి మీడియా, జూన్ 18, ఖమ్మం :** ఖమ్మం వి 6 జిల్లా రిపోర్టర్ సయ్యద్ ఖదీర్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఖమ్మం నగరంలోని పార్సీబంధానికి చెందిన రాము సుధా అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై ఖమ్మం వన్ టౌన్ పోలీసులు ఖదీర్ పైనేగాక, మరికొందరిపై బీఎన్ఎస్ చట్టంలోని 329(4),115(2), 324(2), 79, 351(2), 296(ఎ), 118(1), రెడ్ విత్ 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఖదీర్ తో పాటు అతనికి సంబంధించిన మరో 12 మంది తమ ఇంట్లోకి ప్రవేశించి దాడి చేశారని, తమను చంపడానికి ప్రయత్నించారనేది రాము సుధా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు సారాంశం. ఖదీర్ పై పోలీసులు ఈనెల 16వ తేదీన కేసు నమోదు చేయగా, గురువారం వెలుగులోకి వచ్చింది.

# ఇష్టారాజ్యంగా ఇటుక బట్టీలు

**-పాఠశాల, నివాస గృహాలు, పక్కనే తయారీ**

**-వ్యవసాయ భూములనుయేతరకు వినియోగం**

**టీ మీడియా, జూన్ 18 కామేపల్లి:** ఖమ్మం జిల్లా కామేపల్లి మండలంలో నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీల వ్యాపారం జోరుగా కొనసాగుతోంది. ఎండాకాలం సమీపించడంతో ఇప్పటి నుండే ఇటుకల వ్యాపారం మొదలైంది. ఇతర రాష్ట్రాల నుండి కూలీలను తీసుకువచ్చి, కనీస నిబంధనలు పాటించకుండా యథేచ్ఛగా వ్యాపారం కొనసాగించడం పలు సమస్యలకు దారితీస్తోంది. కనీసం అధికారులు అక్రమ ఇటుక బట్టీల వైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. వేసవికాలంలో ఇళ్ళ నిర్మాణాలు ఎక్కువ జరగడంతో, గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలకు ఇటుకలను వాడుతున్నారు. దీంతో వీటికి మంచి గిరాకీ వుంది. ఈ నేపథ్యంలో మండలంలో ఖమ్మం- ఇల్లెందు, మరియు కొత్త లింగాల- డోర్నకల్ ముచ్చర్ల- ఏన్కూర్ రహదారి వెంట భారీస్థాయిలో ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. పచ్చని పంట పొలాల మధ్య ఇలా ఇటుక బట్టీలు తయారు చేయడం వల్ల పక్కనే ఉన్న పంటలకు నష్టం వాటిల్లుతోందని పలువురు రైతులు వాపోతున్నారు. రోడ్డు పక్కనే బట్టీలకు నిప్పు పెట్టడంతో రోడ్డు మొత్తం పొగతో నిండుతోంది. దీంతో ఆ దారిలో వచ్చి వెళ్లే ప్రయాణికులకు పలు సమస్యలు తలెత్తుతున్నాయని, పలు



ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

**సమస్యల్లో పలు గ్రామాలు..**

కామేపల్లి మండలంలోని కొమ్మినేపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల పక్కనే ఓ యజమాని ఇటుక బట్టీలు నిబంధనలకు విరుద్ధంగా తయారు చేయడంతో పాఠశాల కిటికీల్లో నుండి పొగ, దుమ్ము, దూళితో నానారకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓ పక్క విద్యార్థుల తల్లిదండ్రులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. మరో పక్క నివాస గృహాలు పక్కనే ఇటుక బట్టీలు తయారు చేయడం వల్ల దుమ్ము, దూళి, పొగ, వాసన లాంటివి ప్రత్యక్షంగా పరిసర గ్రామాలను చుట్టుముట్టుతున్నాయి. దుస్తులు ఉతికి బయట ఆరేసుకోవడానికి వీల్లేని పరిస్థితి ఏర్పడిందని, ఇటుక బట్టీలు కాల్చేటప్పుడు వచ్చే వాసన భరించలేని దుస్థితి నెలకొందని కొంత మంది గృహిణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ భవనం కూడా నలుపు రంగులోకి మారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**పన్ను ఎగ్గొడుతున్నా...**

ఎలాంటి పన్ను కట్టని వ్యాపారులు ఏటా రూ.కోట్లలో వ్యాపారం జరుగుతున్నా వీటి నిర్వాహకులు గ్రామ పంచాయతీలకు ఎలాంటి పన్నులు చెల్లించడం లేదు. వ్యాపారంలో 2శాతం పన్ను చెల్లించాలని నిబంధనలున్నా బట్టీల వ్యాపారులు పట్టించుకోవడం లేదు. కొండాయిగూడెం, గోవింద్రాల బంజారా, ముచ్చర్ల, కొమ్మినేపల్లి గ్రామాల్లో ఇటుకబట్టి కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి బట్టీలోనూ దాదాపు లక్ష నుంచి పది లక్షల వరకు ఇటుకలు కాల్చి ఒక్కొక్కటి రూ.8ల చొప్పున మార్కెట్లో విక్రయిస్తుంటారు. ఒక యాజమాని కనీసం ప్రతి వేసవిలో 5లక్షల నుంచి 10 లక్షల వరకు ఇటుకలు విక్రయిస్తారు. వీటి ద్వారా సుమారు రెండు కోట్ల రూపాయలు వరకు వ్యాపార లావాదేవీలు జరుగుతుంటాయి. కానీపంచాయతీలకు ఎలాంటి పన్నులు చెల్లించడం లేదు. వ్యాపారంలో 2శాతం పన్ను చెల్లించాలని నిబంధనలున్నా బట్టీల వ్యాపారులు పట్టించుకోవడం లేదు. కొమినేపల్లి, కొండాయిగూడెం, గోవిందరాల బంజర, ముచ్చర్ల, గ్రామాల్లో ఇటుకబట్టి కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి బట్టీలోనూ దాదాపు లక్ష



నుంచి పది లక్షల వరకు ఇటుకలు కాల్చి ఒక్కొక్కటి రూ. 8ల చొప్పున మార్కెట్లో విక్రయిస్తుంటారు. ఒక యాజమాని కనీసం ప్రతి వేసవిలో 5లక్షల నుంచి 10 లక్షల వరకు ఇటుకలు విక్రయిస్తారు.

సుమారు రెండు కోట్ల రూపాయలు వరకు వ్యాపార లావాదేవీలు జరుగుతుంటాయి. కానీ పంచాయతీలకు ఎలాంటి పన్నులు చెల్లించడం లేదు. విక్రయ సమయంలో ఎలాంటి రసీదులు ఇవ్వడం లేదు. దీంతో వాణిజ్య పన్నుల శాఖకు చెల్లించాల్సిన రెండు శాతం పన్నులు చెల్లించడం లేదు. పంచాయతీ రాజ్ యాక్టు ప్రకారం గ్రామంలో జరిగే విక్రయాల్లో 2శాతం పంచాయతీ ఖాతాల్లో ఖచ్చితంగా జమ చేయాల్సి ఉంటుంది. కానీ వ్యాపారికి నేరుగా కొనుగోలు దారులు డబ్బులు చెల్లించడంతో పంచాయతీ ఆదాయానికి గండి పడుతోంది.

3లో



## వలస ఆదివాసీ సంక్షేమం,అభివృద్ధి

**-డిఎస్పి అరుణ్ కుమార్**

**టీ మీడియా జూన్18,దుమ్ముగూడెం :**మండలం గద్దమడుగు గోత్తికోయ గుంపు, కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంలో పాల్గొన్న డిఎస్పి అరుణ్ కుమార్లిజిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఈ రోజు దుమ్ముగూడెం మండలం గద్దమడుగు గోత్తికోయ గుంపు, కొత్తపల్లి గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంలో డీఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని వలస ఆదివాసీల సంక్షేమం,అభివృద్ధి కోసం పోలీస్ శాఖ తరపున ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు. ఆదివాసీ ప్రజలకు కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత,పిల్లలు విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే

3లో

## విద్యుత్ శాఖ యుద్ధ ప్రాతిపదికన చర్యలు

**- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**టీ మీడియా ,జూన్ 18,ఖమ్మం:**జిల్లాలో ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలు, బలమైన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపుల ప్రభావంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్న నేపథ్యంలో పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సాధ్యమైనంత త్వరగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ లైన్ల ద్వారా విద్యుత్ అందించే చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి పర్యవేక్షణలో విద్యుత్ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నారు. రోజువారీగా వీచే బలమైన గాలులు, దుమ్ము తుఫాన్లు, అకాల వర్షాల కారణంగా విద్యుత్ లైన్లు తెగిపోవడం, విద్యుత్ స్తంభాలు కూలిపోవడం, ట్రాన్స్ఫార్మర్లు దిమ్మలపై నుంచి కింద పడిపోవడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఈ ఘటనలు రాత్రి సమయంలో ఎక్కువగా సంభవించడం వల్ల మరమ్మతు పనుల్లో ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ, విద్యుత్ శాఖ సిబ్బంది నిరంతరం శ్రమిస్తూ విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు కృషి చేస్తున్నారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సూచనలతో బుధవారం రాత్రి వర్షాలు, ప్రతికూల వాతావరణం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాల ప్రభావంతో ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా కొత్తగూడెం- అల్లీపురం రోడ్, దంసలాపురం కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ శాఖ సిబ్బంది వెంటనే స్పందించి దెబ్బతిన్న స్తంభాలు, లైన్ల మరమ్మతు పనులు పూర్తి చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. వ్యవసాయ బావులకు సంబంధించిన విద్యుత్ లైన్లు పొలాల్లో ఉండటం వల్ల రాత్రి సమయంలో మరమ్మతు పనులు చేపట్టడం భద్రతాపరంగా సాధ్యం కాని సందర్భాలు ఉంటాయని అధికారులు తెలిపారు. అలాంటి ప్రాంతాల్లో మరుసటి రోజు ఉదయం ప్రత్యేక బృందాలతో పనులు నిర్వహించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు విద్యుత్ శాఖకు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. తెగిపోయిన విద్యుత్ తీగలు, కూలిపోయిన విద్యుత్ స్తంభాలు లేదా దెబ్బతిన్న ట్రాన్స్ఫార్మర్లు కనిపించినప్పుడు వాటికి దూరంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని తాకరాదని హెచ్చరించారు. ఇటువంటి ఘటనలను వెంటనే సంబంధిత సెక్షన్ అధికారి, సమీప సబ్‌స్టేషన్ లేదా విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యుత్‌కు సంబంధించిన ఏవైనా



ఫిర్యాదులు, అత్యవసర పరిస్థితులు లేదా సేవలకు సంబంధించిన సమస్యల కోసం 24 గంటల పాటు అందుబాటులో ఉండే టోల్ ఫ్రీ నంబర్ 1912ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు జిల్లా యంత్రాంగం మరియు విద్యుత్ శాఖ సమన్వయంతో పనిచేస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.



# అక్రమ అరెస్ట్ లతో ఉద్యమాలను ఆపలేరు

**-కొర్స నర్సింహా మూర్తి**

**టీ మీడియా, జూన్18, ములుగు బ్యూరో:** ములుగు జిల్లాలో ఐదో షెడ్యూల్ అమలు చేయలేక ఇరువర్గాల మధ్య సమస్య అంటూ ప్రజలను తప్పుత్రోవ పట్టించేందుకు కుట్ర చేస్తున్నారని, నిజానికి ఇది చట్టాల అమల్లో ప్రభుత్వం లోపభూయిష్టం గా వ్యవహరించడం అని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆరోపించారు.. పాలకులు తమ తప్పులను కప్పిపుచుకోవడానికి గిరిజన గిరిజనేతర సమస్య అని చెప్తున్నట్లు తెలిపారు. పాలక ప్రభుత్వాల ధ్వంద వైఖరి కారణంగా వలసలు పెరిగి ఇప్పుడు ఐదో షెడ్యూల్ అస్థిత్వం పెను ప్రమాదం లో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.. ఆదివాసీలకు అండగా నిలబడితే అక్రమ హౌస్ అరెస్టులు ఎలా చేస్తారని అన్నారు. ఆదివాసీల కిడ్నాప్ ని ఖండిస్తూ వారికి మద్దతు తెలిపిన నర్సింహా మూర్తిని గురువారం వెంకటాపురం పోలీసులు తన నివాసం లో హౌస్ అరెస్ట్ చేశారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో సర్వే నెంబర్ 209 లో వలస గిరిజనేతరుల కబ్జా లో ఉన్న ప్రభుత్వ భూములను ఆదివాసీలకు పంచాలని ఆందోళన చేస్తూ ఉంటే వారిని అర్ధ రాత్రి కిడ్నాప్ చేసి కిరాయి గుండాల లాగ పోలీసులు వ్యవహరించినట్టు నర్సింహా ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్ధరాత్రి మహిళలని కూడా చూడకుండా జిల్లాలోని అన్ని పోలిస్టేషన్స్ లో నిర్భండించారు అని సెల్ ఫోన్స్ లాక్కొని అరాచకంగా వ్యవహరించినట్టు తెలిపారు. వలస గిరిజనేతరులు ఆదివాసీ ఎమ్మెల్యేల పైన మంత్రుల పైన రాజకీయ పార్టీలను అడ్డుపెట్టుకొని వాళ్ళ పైన పెత్తనం చెలాయిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.. అక్రమ అరెస్ట్ లకు గురైన ఆదివాసీలకు మద్దతు గా నిలబడితే హౌస్ అరెస్ట్ చేస్తే ఉద్యమం ఆగదని..



తెల్లదొరల పైన నల్లదొరల పైన నిజాం పైన ఉద్యమాలు చేసిన ఘనత ఆదివాసీలది అని గుర్తు చేశారు. వాజేడు వెంకటాపురం ఆదివాసీలు నర్సింహా మూర్తి ఇంటికి పరామర్శించారు. హౌస్ అరెస్ట్ అనంతరం ఏటూరునాగారం జనాలతో వెళ్తూ ఉండగా మండపాక చెక్ పోస్ట్ దెగ్గర పోలీసులు అడ్డుకొన్నారు.. పోలీసులకు వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. నాయకులు మహేష్, శంకర్, నారాయణ శివ, రామలక్ష్మి, పద్మ పాల్గొన్నారు.



## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**-మెరుగు సత్యనారాయణ పిలుపు**

**టి మీడియా,జూన్ 18, ఏన్కూర్:**ఈ నెల 20, 21, 22 తేదీలలో మహబూబ్‌నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాల్గవ రాష్ట్ర మహాసభలను, "ఛలో మహబూబ్‌నగర్" బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం ఏన్కూరు మండల సిపిఐ(ఎం) కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమాజానికి తిండి పెడుతున్న వ్యవసాయ కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, దేశంలో ఆకలి, దరిద్రం, నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారుమహాసభలకు ముఖ్య వక్తలుగా సిపిఐ(ఎం) నేత తమ్మినేని వీరభద్రం, జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, రాజ్యసభ సభ్యులు శివదాసన్, ఆర్. వెంకట్రాములు, టి. సాగర్, జాన్ వెస్లీ, పి. జయలక్ష్మి తదితర కేంద్ర, రాష్ట్ర నాయకులు హాజరుకానున్న నేపథ్యంలో, వ్యవసాయ కార్మికులు, పేదలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఇటికాల లెనిన్, సిఐటియు మండల కార్యదర్శి ఏర్పుల రాములు, మండల కమిటీ సభ్యులు కూరపాటి నరసింహారావు, కిలారి నాగరాజు, వర్ధబోయిన నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




## బిఎల్‌వోలు అందుబాటులో ఉండాలి

**టి మీడియాజూన్ 18., ఏన్కూరు:**ప్రతి పోలింగ్ బూత్‌కు అందుబాటులో బీఎల్‌ఓ ఉండాలని అడిషనల్ కలెక్టర్ శ్రీజ అన్నారు. ఎస్ఐ ఆర్ ప్రోగ్రామ్‌లో భాగంగా గురువారం ఏన్కూర్ రైతు వేదికలో బీఎల్‌ఓలు, బిఎల్‌ఏలు, గ్రామ సర్పంచులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ నెల 25వ తేదీ నుండి బీఎల్‌ఓలు, బిఎల్‌ఏలు, డోర్ టు డోర్ ప్రోగ్రామ్ చేపట్టాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫామ్‌ను తప్పుగా పూర్తి చేయకుండా కూడా తీసుకోవాల్సిన బాధ్యత బీఎల్‌ఓలు, బిఎల్‌ఏలదే అని అన్నారు. రాజకీయ నాయకులు,ఓటర్లు ,బీఎల్‌ఓ, బిఎల్‌ఏలకు సహకరించాలని, అదనపు కలెక్టర్ శ్రీజ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శేషగిరిరావు, ఎంపీడీవో పి. భాగ్యశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## మానవ జీవనంలో యోగ ఒక భాగమే.

**హోమియో వైద్యురాలు**

**టీ మీడియా ,జూన్ 18, కూసుమంచి:**మానవ జీవన విధానంలో యోగ ఒక భాగమేనని, దాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని కూసుమంచి మండల హోమియో వైద్యురాలు పోరిక జ్యోతి, యోగ శిక్షకురాలు మాధవి సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక హోమియో వైద్యశాలల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. యోగ అలవర్చుకుంటే ప్రతి మనిషి పూర్తి ఆరోగ్యం వంతులుగా జీవిస్తారని వారు పేర్కొన్నారు. యోగ చేయడం వల్ల దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలను అధిగమించవచ్చని వారు చెప్పారు. యోగాతో వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటు, మానసిక ఆనందం చేకూరుతుందని, ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి ఆందోళన చెందకుండా మానసిక ఆరోగ్యంతో ఉండే అదృష్టం కలుగుతుందని వారు సవివరంగా చెప్పారు. జీవన ఆయుషు పెంచుకునేందుకు ప్రతి ఒక్కరు యోగాను అలవర్చుకొని, ఆచరణలో పెట్టేందుకు కృషి చేయాలని జ్యోతి,మాధవి కోరారు ఈ కార్యక్రమంలో హోమియో వైద్యశాల సిబ్బంది ఐ రామకృష్ణ,వి రాధ కుమారి ,తదితరులు పాల్గొన్నారు.





## లేఔట్ అనుమతికి అప్రోచ్ రోడ్డు నిర్మాణం

**-జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**టి మీడియా, జూన్ 18, ఖమ్మం:**లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్ హాల్లో జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పాల్గొన్నారు. పెండింగ్ ఉన్న లేఔట్ అనుమతులపై కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, ప్రతి లే అవుట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ లేఔట్ అనుమతులకు వచ్చిన 17 దరఖాస్తులను కమిటీ పరిశీలించిందని అన్నారు. లేఔట్ అనుమతులను మంజూరు చేసే సమయంలో తప్పనిసరిగా ఎటువంటి వాటర్ బాడి ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో రాకుండా జాగ్రత్త పడాలని అన్నారు. లేఔట్ ప్రాంతంలో గతంలో ఏమైనా నీటి వనరులు ఉన్నాయా అని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా సాంకేతికతను వినియోగిస్తూ పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని, మనం జారీ చేసిన అనుమతుల నిబంధనలను అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారు లేదో పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, ఎస్.డి.సి. సదానందం, ఇర్రిగేషన్ సిఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, పి ఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ. శ్రీనివాసా చారి, సుడా సిపిఓ రాజ్ కుమార్, మునిసిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వలస ఆదివాసీ సంక్షేమం,అభివృది

వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు. వర్షాకాలంలో తమ ఇండ్ల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,అధికంగా మురుగు నీరు చేరడం వలన దోమలు అధికమై డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ వంటి విషపూరిత జ్వరాల బారిన పడే అవకాశం ఉందని తెలియజేశారు. గంజాయి,మత్తు పదార్థాల వలన కలిగే దుష్ప్రభావాలను గ్రామస్తులకు వివరించి ఎవరైనా గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లుగాని, వినియోగిస్తున్నట్లుగాని తెలిస్తే సమాచారాన్ని పోలీసు వారికి తెలియజేయవలసిందిగా కోరారు. ఓటీపీలు ఎవరికి షేర్ చేయవద్దని, అనవసర లింకులు క్లిక్ చేయవద్దని సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్లు ధరించాలని, రోడ్డు భద్రత పై అవగాహన ఉండాలని సూచనలు చేశారు. అనంతరం గ్రామ ప్రజలకు గృహ అవసర వస్తువులను, పిల్లలకు పలకలు, పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వెంకటప్పయ్య, ఎస్సై జగన్మోహన్ చారి, మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## సీడ్ బాల్స్ పై అవగాహన .

**టీ.మీడియా, జూన్18,చింతూరు:**పీపుల్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చింతూరు మండలం నర్సింగపేట గ్రామంలో "సీడ్ బాల్స్ పై అవగాహనా కార్యక్రమం" ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది మాట్లాడుతూ, ప్రతి రైతు తమ గ్రామాల్లో ఖాళీ స్థలాల్లో సీడ్ బాల్స్ తయారు చేసి వేయాలని పిలుపునిచ్చారు. సీడ్ బాల్స్ అంటే మట్టిలో విత్తనం ఉంచి చిన్న బంతులుగా చేసి, చెట్లు లేని ఖాళీ స్థలాల్లో విసిరివేయడం వల్ల చీడపీడల నుండి రక్షణ లభించి మొక్కలు సహజంగా పెరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సిబ్బంది, స్థానిక రైతులు, గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అమరుల ఆశయ సాధనే లక్ష్యంగాపోరాడుదాం

**-పల్లపు వెంకట్..**

**టీ.మీడియా,జూన్18, చింతూరు:**ఎర్రజెండా ముద్దుబిడ్డలు ఏజెన్సీ ఆదివాసీల హక్కుల సాధనకై తమ జీవితాలను ధారపోసిన అమరవీరుల ఆశయ సాధనకై అందరూ ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని గురువారం తులసిపాక గ్రామంలో ఏర్పాటు చేసిన కట్టం కన్నయ్య రెండవ వర్ధంతి సభలో మండల కార్యదర్శి పల్లపు వెంకట్.. జిల్లా కమిటీ సభ్యులు సీసం సురేష్లు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తొలుత కట్టం కన్నయ్య స్మారక స్తూపం వద్ద ఎర్రజెండా ఎగురవేసి చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు జోహార్లు అర్పించారు. అనంతరం కలుముల మల్లేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో పల్లపు వెంకట్ మాట్లాడుతూ కూటమి పాలనలో కార్పొరేట్ సంస్థల శక్తులకు తప్ప సామాన్యులకు ఎటువంటి ప్రయోజనం కలగలేదన్నారు. ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో నేటికీ త్రాగునీటి ఎద్దడి రవాణా సౌకర్యం లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. జిల్లా నాయకులు సీసన్ సురేష్ మాట్లాడుతూ కట్టం కన్నయ్య ఐదు సార్లు ప్రజాప్రతినిధిగా ఈ ప్రాంతంలో పనిచేసే అనేక ఆదివాసి పోరాటాల్లో తనదైన సత్తా చూపారని ఎప్పుడు పార్టీ పోరాటాలకు పిలుపునిచ్చిన వెంటనే స్పందించి ఉద్యమాల్లో పాల్గొనే వారని అన్నారు. ఈ వర్ధంతి సభలో కన్నయ్య కుటుంబ సభ్యులు కట్టశీ జోగమ్మ ,రామకృష్ణ, వెంకటలక్ష్మి , మండల కార్యవర్గ సభ్యులు మొటు రాజయ్య, పోడియం లక్ష్మణ్, మండల కమిటీ సభ్యులు కారం సుబ్బారావు, చింత రాంబాబు ,పట్రా రమేష్ మొర్రం పిడగయ్య ,సోడ్ దుర్గారావు పాల్గొన్నారు.

